# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 17 మార్చి 2023


## లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ వేగవంతం చేయాలి - కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి, మార్చి 16ప్రభాతవార్త:

ఝరికోన, గాలివీడు, రామాపురం, ఎల్ఆర్ పల్లె లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించి భూసేకరణ ఏప్రిల్ 20 నాటికి పూర్తి చేయాలని తహశీల్దార్‌ను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఝరికోన, గాలివీడు, రామాపురం, ఎల్ఆర్‌పల్లె, కలిబండా, బెస్తపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ భేసేకరణ వేగవంతంపై సంబంధిత తహశీల్దార్‌లు, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ గిరీషా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ జరికోన, గాలివీడు, రామాపురం, ఎల్ఆర్‌పల్లె లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ ఎంత చేశారు. ఎంత చేయాలి ఏ స్టేజిలో ఉంది తదితర వివరాలు ఆడిగి తెలుసుకుని ప్రాధాన్యత క్రమంలో ఏప్రిల్ చివరి నాటికి భూసేకరణ ప్రక్రియలను పూర్తి చేయాలని సంబంధిత తహశీల్దార్‌లను సూచించారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో జరుగుతున్న చెరువు పనులను పరిశీలించానని, చాలా మంచి పనిని, అక్కడ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ చెరువు పనులు పూర్తయి చెరువులో నీళ్లు వస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని, తద్వారా రైతులకు మేలు చేసిన వాళ్ళమవుతామన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మిథున్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

### - కలెక్టర్, ఎస్పీలకు టిడిపి ఫిర్యాదు

రాయచోటి, మార్చి 16ప్రభాతవార్త:

రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిథున్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌నాయుడు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంట నరహరి, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటా మూర్తి ఆధ్వర్యంలో గురువారం అన్నమయ్య జిల్లాలో కలెక్టర్ గిరీషా పిఎస్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో భారత రాజ్యంగం పక్కనపెట్టి తమ సొంత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. దీనికి కొంత మంది అధికారులు సహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, సుధాకర్, సుబ్బనరసయ్య, ప్రతాప్‌రాజు, శ్రీనివాసులు, టిడిపి లీగల్ సెల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో గాలేరు - నగరి పనులకు అధిక ప్రాధాన్యత

**రూ.870 కోట్లు నిధులు కేటాయింపు**
**అన్నమయ్య ప్రాజెక్టుకు మొండిచేయి**
**కేవలం 20 లక్షలు కేటాయింపు**
**పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు 106 కోట్లు**
**తెలుగుగంగ పనులకు 232 కోట్లు**
**పింఛా ప్రాజెక్టుకు 8 కోట్లు నిధులు**

గాలేరు - నగరి మొదటిదశ నిర్మాణ పనులు

రాజంపేట అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త

రాష్ట్ర బడ్జెట్‌లో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులకు మొండిచేయి చూపారు. అలాగే పింఛా ప్రాజెక్టుకు నామమాత్రంగా 8 కోట్ల నిధులు కేటాయించారు. గాలేరు - నగరి పనులకు పెద్దపీట వేశారు. 855.35 కోట్ల నిధులు కేటాయించారు. పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు 106.59 కోట్ల నిధులు కేటాయించారు. మొత్తానికి కడప నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీరు పర్యవేక్షణలో జరుగుతున్న సాగునీటి ప్రాజెక్టు పనులకు 1081.25 కోట్ల నిధులు కేటాయించారు. ఈ విషయాన్ని చీఫ్ ఇంజనీరు హరినాథ్‌రెడ్డి 'వార్త'కు తెలిపారు. గురువారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు ఒకవిధంగా పర్వాలేదనిపించినా ప్రాధాన్యత పనులకు నిధుల కేటాయింపులు లేకపోవడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాలేరు - నగరి మొదటిదశ పనులకు 803.37 కోట్ల నిధులు కేటాయించారు. భూసేకరణకు 30.87 కోట్లు కేటాయించారు. ఆర్ అండ్ ఆర్ పనులకు 36.32 కోట్లు కేటాయించారు. గాలేరు -నగరి ప్రాజెక్టు పనులకు నిధుల కేటాయింపుకు కారణంగా హంద్రీనీవా సృజలస్రవంతి(హెచ్ఎన్ఎస్) పనులకు అనుసంధానం చేయనున్న నేపథ్యంలో ఈ కేటాయింపులు చేసినట్లు సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక సిఎం సొంత నియోజకవర్గం పులివెందుల నియోజకవర్గంలో కీలక ప్రాజెక్టు పిబిసి పనులకు 91.9 కోట్లు, భూసేకరణకు 58 లక్షలు, ఆర్ అండ్ ఆర్ పనులకు 10 కోట్లు కేటాయింపులు జరిగాయి. అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులకు టెండర్లు పూర్తయి ఉన్నతస్థాయి స్టాండింగ్ కమిటి ఆమోదం తెలిపినా బడెజట్‌లో మాత్రం భూములు కేటాయించలేదు. కేవలం 20 లక్షలు కేటాయించారంటే ఆశ్చర్యం కలుగుతోంది. అసలు ఈ కేటాయింపు ఏమిటో అధికారులకే అంతుబట్టడంలేదు. ప్రాజెక్టు నిర్వహణకు అనుకున్నా అది కూడా సరిపోదు. దీన్నిబట్టి చూస్తే అన్నమయ్య ప్రాజెక్టు పనుల పట్ల పాలకపక్షానికి ఏమేరకు చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. అన్నమయ్య ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని నీటిపారుదలశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారా లేదా అని కనీసం ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు కనీసం ఆరా తీసినట్లు కూడా కనిపించడంలేదు. అధికారులు మాత్రం కేటాయింపులు భవిష్యత్తులో ఉంటాయని, బడ్జెట్‌తో సంబంధం లేదని అంతర్గత సంభాషణలో చెబుతున్నారు. ప్రాధాన్యత ప్రాజెక్టు కింద అన్నమయ్య ప్రాజెక్టుకు ఏ మేరకు నిధులు కేటాయిస్తారన్నది త్వరలో తేలనుంది. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 660 కోట్లు. ఇకపోతే వరదల్లో కొట్టుకుపోయిన పింఛా ప్రాజెక్టు పూర్తికి 68 కోట్లు కాగా 8 కోట్లు మాత్రమే కేటాయించారు. అన్నమయ్య ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో కనీసం 300 కోట్లు కేటాయించాల్సి ఉంది. మైలవరం ప్రాజెక్టుకు 1.17 కోట్లు, వెలిగల్లుకు 1.57 కోట్లు కేటాయించారు. గాలేరు నగరి రెండోవిడత పనుల ఊసే లేదు. ఈనేపథ్యంలో రానున్న రోజుల్లో బడ్జెట్ కేటాయింపులతో సంబంధం లేకుండా జిల్లాలో అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులకు ఏ మేరకు నిధులు కేటాయిస్తారో వేచి చూడాల్సిందే.



బాహుదానదిలో జరుగుతున్న పింఛా ప్రాజెక్టు పనులు, అన్నమయ్య ప్రాజెక్టుకు బడ్జెట్‌లో మొండిచేయి

## ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

### - మొదటి ప్రాధాన్యతలో తేలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితం - కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్

కడప, మార్చి 16 ప్రభాతవార్త

కౌటింగ్ పక్రియను పరిశీలిస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఉత్కంఠ భరితంగా కొనసాగుతోంది. అనంతపురం నగరంలోని జెఎన్‌టియు కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌ను అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఎన్నికల అధికారుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్ర పరిచిన బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు అధికారులు చేర్చారు. తొలుత ఎన్నికల సమయంలో నమోదైన ఓటింగ్‌కు బ్యాలెట్ బాక్సులలో ఉన్న ఓట్లను సరి చూసే ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. అయితే పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఒక బాక్సులో ఎక్కువగాను, రెండు బాక్సులలో తక్కువగాను ఓట్లు ఉన్నట్లు గుర్తించడంతో కొంత వివాదం తలెత్తగా ఎన్నికల అధికారులు సర్ది చెప్పడంతో సమస్య సర్దుమనిగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభించి 12 టేబుళ్లను ఏర్పాటు చేసి మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. ఇందులో వైసీపీ బలపర్చిన అభ్యర్థిరామచంద్రారెడ్డికి 8846 ఓట్లు వచ్చి ప్రథమ స్థానంలో నిలవగా, ఒంటేరు శ్రీనివాసరెడ్డికి 6,853 ఓట్లు రాగా ఎవరికీ 50 శాతం పైబడిన ఓట్లు రాక పోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. రాత్రి 10 గంటల వరకు ఎవరికీ పూర్తి మెజార్టీ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. అదే విధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో బ్యాలెట్ బాక్సులలో ఓట్లు సరిచూసే ప్రక్రియ గురువారం సాయంత్రం వరకు కొనసాగగా సాయంత్రం 6గంటలకు 24 టేబుళ్లను ఏర్పాటు చేసి మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు ప్రారంభించగా రాత్రి 10 గంటల వరకు లెక్కి స్తున్నా మొదటి రౌండ్ పూర్తి కాలేదు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితం గురువారం అర్ధరాత్రికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితం శుక్రవారం రాత్రికికానీ, శుక్రవారం కానీ వెల్లడయ్యే అవకాశం కనిపిస్తోంది.

## టిడిపి అధికారంలోకి వస్తే పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం

### టిడిపి జాతీయ కార్యదర్శినారా లోకేష్

పెద్దతిప్ప సముద్రం, మార్చి 16 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా తంబాలపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలంలోని కుమ్మరి వారి పల్లి లో ఏర్పా టు చేసిన యువతి యువకుల సమీక్ష సమావేశంలో నారా లోకేష్ అన్నారు. ప్రస్తుత అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పరిపాలనలో పూర్తిగా విఫలం అయిందని యువగళం పాదయాత్ర తంబళ్లపల్లి నియోజకవర్గంలో గల పిటిఎం మండలానికి చేరింది అనంతరం కుమ్మరి వారి పల్లి గ్రామం వద్ద గల ఓ ఫంక్షన్ హాల్‌లో యువకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో యువకులు. నిరుద్యోగులు తమ సమస్యలను నారా లోకేష్ కు విన్నవించడంతో ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో పాటు మదనపల్లి పుంగనూరు. లాంటి నగరాల్లో కూడా పరిశ్రమలు లేవని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తంబళ్లపల్లి నియోజకవర్గానికి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో చంద్రబాబు హయాంలో మంచి ఉద్యోగాలు నిరుద్యోగులకు అవకాశం లభించేదని అప్పట్లోనే 32వేల డి ఎస్ సి పోస్టులను మంజూరు చేయించిందని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పాలనలో గంజాయి తయారు చేస్తున్నారని వాటిని సరఫరా చేసి యువతను తప్పుదారి పట్టిస్తున్నారని ఆవేశం వ్యక్తం చేశారు. ఆనాడు టిడిపి హయాంలో హెరిటేజ్ ను 1992 స్థాపించాలని దీనివల్ల 3300 కోట్లు టర్నోవర్ చేసిందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ తెస్తామని గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన పథకాలన్నీ జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. డీజిల్. పెట్రోల్ తో పాటు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని విమర్శించారు. ప్రజల కోసం మనం నమ్ముకున్న సిద్ధాంతల పట్ల గట్టిగా పోరాటాలు చేస్తేనే ప్రజా నాయకులు అవుతారని ఆయన వివరించారు. యువతి యువకులు చేతుల్లోనే రాజకీయ భవిష్యత్తు ఉందని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని బలపరిచి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్. రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పర్వీన్ తాజ్. మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి. మనోజ్ కుమార్ రెడ్డి. టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప. మండల కార్యదర్శి శి వానంద.సీనియర్ నాయకులు కట్టా సురేంద్ర నాయుడు.కట్ట వెంకటరమణ. మద్దయ్యగారిపల్లి హరి. మస్తాన్ శ్రీనివాసులు తంబళ్లపల్లి అసెంబ్లీ పోల్స్ కోఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు. దేవరింటి కుమార్. ఎల్ ఎస్ షఫీ. మాజీ ఎంపీటీసీ చిన్న. ఆదినారాయణ వినోద్ రమేష్ బాబు. రామంజి. తెలుగుదేశం నాయకులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## మంగంపేట బైరటిస్ ప్రాజెక్టుకు సంబంధించి

# భూసేకరణ వేగవంతం చేయండి

### - ఆర్‌అండ్‌ఆర్ ప్రపోజల్ త్వరగా పంపాలి

### - సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి, మార్చి 16 ప్రభాతవార్త:

ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బైరటిస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ గిరిషా పిఎస్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన మంగంపేట బైరటిస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పురోగతిపై జెసి, రాజంపేట సబ్ కలెక్టర్, సంబంధిత అధికారులతో కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ మంగంపేట బైరటిస్ ప్రాజెక్టుకు సంబంధించి అధిక ప్రాధాన్యత ఇచ్చి భూసేకరణ పూర్తితో పాటు త్వరగా ఆ భూమిని అప్పచెప్పాలని తహశీల్దార్‌కు కలెక్టర్ ఆదేశించారు. మంగంపేట ఆర్‌అండ్‌ఆర్ కాలనీ కోసం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజి ఎస్టిమేషన్ త్వరగా వేసి పంపించాలని ఆర్‌డబ్ల్యుఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. పులపుత్తూరు, మంగంపేట ప్రాంతాలను వారానికి ఒకసారి పరిశీలించి అక్కడ పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, ఓబులవారిపల్లి తహశీల్దార్ పీరుమున్ని, కలెక్టరేట్ భూసేకరణ విభాగం సూపర్డెంట్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం... మామిడి రైతుకు భారీనష్టం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 16 ప్రభాతవార్త

విరగబూసిన మామిడి పూత

రైల్వేకోడూరు మండలంలోని పలు గ్రామ పంచాయతిల్లో గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా వీచిన మెరుపులు, ఉరుములు, పెనుగాలులకు మామిడి రైతులు కుదేలైపోయినట్లు సమాచారం. పూర్తిస్థాయిలో అప్పులు చేసుకొని మామిడి రైతులు పంటను సాగు చేసుకొంటున్న సందర్భంలో ఆకస్మికంగా మామిడి పంటపై వర్షం పడడంతో పంటకు వస్తున్న తెగులును, వాన దెబ్బకు మంగు వస్తున్న సందర్భంలో కష్టకాలం పనిచేసిన మామిడి రైతులకు ఈ వర్షంతో అప్పులతో కుదేలయ్యే పరిస్థితి మెండుగా ఉంటుందని కొంతమంది రైతులు బోరున విలపించారు. మండలంలోని శెట్టిగుంట, కుక్కలదొడ్డి, విపిఆర్ కండ్రిక, వివికండ్రిక, వెంకటరెడ్డిపల్లె, రాఘవరాజపురం, సూరపురాజుపల్లె తదితర గ్రామ ప్రాంతాల్లో ఉన్న మామిడి పంటకు గురువారం సాయంత్రం వీచిన పెనుగాలులకు ఉన్న పూత పూర్తిస్థాయిలో మంగుతో నాశనమై ఉంటుందని కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో అప్పులు చేసుకొని మామిడి పంటను సాగు చేసుకొన్న సందర్భంలో ఉన్నఫళంగా మామిడి పంటపై వర్షం పడడంతో పూత ఉంటుందా పూత రాలిపోతుందా అన్న అనుమానాలు మామిడి రైతులను పట్టి పీడిస్తున్నాయి. పూర్తిస్థాయిలో అప్పులు తెచ్చి మందులను మామిడి పంటపై కొట్టిన సందర్భంలో పూతలోనే పిందె వాడిపోవడంతో దిక్కుతోచని స్థితిలో అరటి రైతులు కొట్టమిట్టాడుతున్నారని పలురకాల అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అప్పులతో సాగు చేస్తున్న మామిడి పంట హెక్టార్లలో సాగు చేసుకున్న సందర్భంలో అకాల వర్షం రైతులను నట్టేట ముంచుతుందని కొంతమంది రైతులు ఆందోళన చెందుతున్నారని దిక్కుతోచని స్థితిలో మామిడి రైతులు భారీ నష్టంతో కుప్పకూలిపోయే పరిస్థితులు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఈ నష్టంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వేడుకొంటున్నారు.

## అమరజీవి త్యాగం అందరికీ ఆదర్శనీయం

### జయంతి వేడుకల్లో కలెక్టర్ విజయ్ రామరాజు

బద్వేలు, మార్చి 16 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జేసీ సాయి కాంత్ వర్మ తో పాటు బీసీ వెల్ఫేర్ అధికారి బ్రహ్మయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు వారందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు అశేష స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. అంతటి మహోన్నతమైన స్వాతంత్ర్య సమరయోధులు, అమరజీవి పొట్టిశ్రీరాముల త్యాగాన్ని ఈ రోజు తెలుగువారందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానవులంతా ఒక్కటే కుల మత భేదం ఉండకూడదనే నినాదంతో ముందుకు వెళ్లే వారన్నారు. దేశంలో కుల వివక్షత అధికంగా ఉన్న ఆ రోజుల్లో.. సామాజిక రుగ్మతల పట్ల పోరాటం చేశారన్నారు. తెలుగు భాష మాట్లాడే వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ సంకల్పంతో నిరాహార దీక్ష చేపట్టి పొట్టి శ్రీరాములు 1952 డిసెంబర్ 15న అర్ధరాత్రి తన ఆశయ సాధనకు ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం.. ప్రత్యేక రాష్ట్రం కావాలని గాంధేయ మార్గంలో పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమర జీవి త్యాగాన్ని ఈ తరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రామ్మోహన్ రెడ్డి, ఎన్.ఐ.సి విజయ్ కుమార్, డీసీఓ సుభాషిణి, ఎల్.డి.ఎం దుర్గా ప్రసాద్, సిపిఓ వెంకటరావు, స్టెప్ సీ-ఈఓ సాయి గ్రేస్, జిల్లా అధికారులు,అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వేసిన హెచ్చరిక బోర్డులు తొలగింపు

### దర్జాగా ప్రభుత్వ స్థలం కబ్జా - లక్షల రూపాయలకు విక్రయాలు

### పట్టించుకోని అధికారులు - కూతవేటులో సచివాలయం

### మామూళ్ళు తీసుకొని ప్రభుత్వ స్థలాలు కబ్జాదారులకు కట్టబెడుతున్న వైనం



హెచ్చరిక బోర్డు తొలగించి విక్రయాలు జరిపిన ప్రభుత్వ స్థలం, ప్రభుత్వ స్థలంలో కబ్జాదారులు నిర్మించిన ప్రహరీ గోడ.

బద్వేలు, మార్చి 16 ప్రభాతవార్త :

గోపవరం మండలం మడకలవారిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా కబ్జా చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. సర్వే నెంబర్ 988 లో ప్రభుత్వ స్థలం ప్రజా అవసరాలకు 12 సెంట్ల స్థలాన్ని అధికారులు ఖాళీగా వదిలారు. ఖాళీగా వదిలిన ప్రభుత్వ స్థలంపై కన్నేసిన కబ్జాదారులు ఆక్రమిస్తుంటే ఈ మధ్య కాలంలో గోపవరం రెవిన్యూ అధికారులు ఆ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. ఈ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని, ప్రభుత్వ స్థలంగా గుర్తించిన నేపథ్యంలో ఎవరైనా నిర్మాణాలు చేపడితే చర్యలు చేపడుతామని హెచ్చరిక బోర్డులు వేశారు. అయినప్పటికీ కబ్జాదారులు ఖాతరు చేయకుండా దర్జాగా వేసిన హెచ్చరిక బోర్డులు తొలగించి లక్షల రూపాయలకు విక్రయించినట్లు సమాచారం. దీనికి తోడు రెవిన్యూలో పనిచేసే కొంత మంది సిబ్బంది మామూళ్ళు తీసుకొని కబ్జాదారులకు వత్తాసు పలకడమే కాకుండా హెచ్చరిక బోర్డులు తొలగించి విక్రయాలు జరుపుతున్నట్లు తెలిసినా కూడా చూస్తూ ఉన్నట్లు సమాచారం. లక్షల రూపాయల ప్రభుత్వ స్థలాలను కబ్జాదారులు ఇష్టానుసారంగా ఆక్రమిస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ప్రభుత్వ స్థలాలు పూర్తిగా కబ్జాకు గురవుతున్నాయి. వార్డులో చీమ చిటుక్కుమంటే పరుగులు పెట్టే సచివాలయ సిబ్బంది నిద్రావస్థలో ఉన్నారు. హెచ్చరిక బోర్డులు వేసిన కూతవేటు దూరంలోనే దర్జాగా బోర్డులు తొలగించి విక్రయాలు జరిపారంటే అధికారులు, సచివాలయ సిబ్బంది ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి. దాదాపు కోటి రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలం నేడు పూర్తిగా కబ్జాకు గురైంది. వాటిని కాపాడుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలాలు ఇప్పటికే ఎక్కడ చూసినా కబ్జాకు గురవుతూనే ఉన్నాయి. అక్కడక్కడా కాపాడుతున్నప్పటికీ కబ్జాదారులు వెంట పడుతున్నారు. సర్వే నెంబర్ 988 లో గతంలోనే కబ్జాకు పాల్పడ్డారని ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారే తప్ప వారిపైన ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ రోజు మళ్ళీ కబ్జాకు గురైనట్లు కనపడుతుంది. ఎక్కడైనా స్థలం ఆక్రమించారంటే అధికారులు నోటీసులు ఇచ్చి హంగామా చేస్తారు. కానీ ప్రభుత్వ స్థలం ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని విన్నవిస్తున్నా కబ్జాదారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వరు. అవసరమైతే ఆ కబ్జాదారులతోనే కుమ్మక్కై లావాదేవీలు జరుపుతారు తప్ప ప్రభుత్వ స్థలాలు కాపాడుదామనే ఆలోచన లేకపోవడం వల్లే పట్టణంలో అనేక ప్రాంతాల్లో ప్రజా అవసరాల కోసం వదిలిన ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురైనట్లు స్పష్టంగా కనపడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

### - తెలుగు పేపర్-2కు 477 మంది గైర్హాజరు

### - రాయచోటి పట్టణంలో 7 పరీక్ష కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ

రాయచోటి మార్చి 16, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 52 పరీక్ష కేంద్రాల్లో 2వ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా 13325 మంది విద్యార్థులకు గాను 477 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 11974 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాయి జూనియర్ కళాశాల, వీరభద్ర కళాశాల, ప్రతిభ జూనియర్ కళాశాల, రాజు జూనియర్ కళాశాల, సీఎన్ రాజు జూనియర్ కళాశాలలు కలిపి 6 పరీక్ష కేంద్రాలతో పాటు ఎర్రగుంట్ల గురుకుల పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే కాకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులతో పాటు అధికారులు ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రం వైపునకు విద్యార్థుల తల్లిదండ్రులు కానీ, ఇతరులను కానీ, రానివ్వకుండా అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 9 గంటలకు గేట్లు మూసివేసి తాళాలు వేశారు. రాయచోటి పట్టణంలోని పరీక్ష కేంద్రాలలో ఎక్కడా ఎటువంటి మాస్ కాపీయింగ్ జరిగిన దాఖలాలు కానీ, విద్యార్థులు డీపార్ అయిన దాఖలాలు కానీ లేవు. తొలి రోజు ఇంటర్మీడియట్ మొ

## డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అమరజీవికి నివాళి

**జమ్మలమడుగు, మార్చి 16, ప్రభాతవార్త:**

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన అమరుడు పొట్టి శ్రీరాములు అని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. స్థానిక జమ్మలమడుగు డీవైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో ఆయన జయంతిని పురస్క రించుకొని ప్రొద్దుటూరు రోడ్డులోని విగ్రహా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారు అనేక అవమానాలతో జీవించే సందర్భంలో తెలుగు వారికి కూడా ఒక ప్రత్యేక రాష్ట్రం అవసరమని భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడుతు న్నారు. 1952 అక్టోబరు 19న ఆమ రణ దీక్షను ప్రారంభించి డిసెంబరు 15న రాష్ట్రం కోసం అమరు డయ్యాడన్నారు. ఆయన త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ ఏర్ప డిందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా లేదు, రాయలసీమకు ఉత్తరాంధ్రకు భుండెల్ ఖండ్ తరహా ప్యాకే జీ ఇవ్వలేదన్నారు. ఆంధ్ర రాష్ట్ర యువత పొట్టి శ్రీరాము లును ఆదర్శంగా తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభహాన్, కృష్ణారెడ్డి, దివాకర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మైదుకూరు మార్చి 16, ప్రభాతవార్త**

మైదుకూరు మండలం వని పెంట గురుకుల పాఠశాల సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు, మైదుకూరు అర్బన్ ఎస్.ఐ గుణ మద్దులేటి ఇచ్చిన సమాచారం మేరకు కలసపాడు మండలం కొండపేట గ్రామానికి చెందిన బాసిరెడ్డి వెంకట రంగారెడ్డి బుధవారం రాత్రి కడప లొ బసచేసి గురువారం తెల్లవారుజామున తన సొంత గ్రామమైన కొండపేటకు వెళుతూ గురుకుల పాఠశాల దగ్గరకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతి చెందాడని తెలిపారు. మైదుకూరు అర్బన్ ఎస్సై గుణ మద్దిలేటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమరజీవి జయంతి వేడుకలు

**మైదుకూరు మార్చి 16, ప్రభాతవార్త**

మైదుకూరు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరా ములు జయంతి సందర్భంగా అమ్మ వారి శాలలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం అమ్మవారిశాల నుండి ఊరేగింపుగా మార్కెట్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా, యలవలి హరి, దొంతు వెంకట సుబ్బయ్య, డివి సునీల్, మిట్టా సురేష్, ఎలిశెట్టి ప్రసాద్, దరిష శ్రీని వాసులు, కొప్పారపు రామకృష్ణ, శంకురు రమణయ్య, కోటా సంజీవ్, జొన్నలగడ్డ శ్రీరాములు, పబ్బతి వేణు, చిలంకురి మారుతి, సీకాళ్ల గోపాల్ ,ఇమ్మిడిశెట్టి సతీష్, యాలనూరు శివ, పెరురు రాము, నాగేళ్ల శేషు, అయ్యపుశెట్టి సురేంద్ర పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతి

**రామసముద్రం మార్చి 16, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని రామసముద్రంలోని బజారు వీదిలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.తర్వాత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం పొట్టిశ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.

## ఎన్నికలు వస్తే సిఎం సహా అందరికీ గేట్‌పాస్ సిద్ధం

**జనసేన డాక్టర్ మైఫోర్సు మహేష్**

**మదనపల్లి క్రైం మార్చి 16, ప్రభాతవార్త**

జనసేన పార్టీ 10 వ ఆవి ర్భావ సభకు వచ్చిన స్పందన చూసి వైసిపి వారికి వణుకు మొదలైందని, మాకు గేటు పాసులు ఇవ్వడం కాదు సిఎం సహా అందరిని ఇంట్లో కుర్చోబెట్ట డానికి ప్రజలే మీకు గెటుపాస్ రెడి చేశారని జనసేన పార్టీ దక్షిణ రాయల కోస్తా పార్లమెంటరీ సమన్వయ కర్త డాక్టర్ మైఫోర్స్ మహేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ మంత్రులు అమర నాథ్, రోజా, అంబటి, మాజీ మంత్రి పేర్ని నాని జనసేన సభపై అవాస్తవాలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పొత్తుల విషయాన్ని పవన్ కళ్యాణ్, చంద్రబాబునాయుడు చూసుకుంటారని అంతవరకూ టిడిపి వారు అనవసర, అసత్య ప్రచారాలు మానుకుని పొత్తులకు సహకారించాలని సూచించారు. 20, 30 సీట్లు అంటూ అనవసర ప్రచారం వద్దని హితవు పలికారు. పవన్ కళ్యాణ్ సూచనలతో జనసేన పార్టీ బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మల్లిక, శోభ తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అమరజీవి జయంతి వేడుకలు

**మైదుకూరు మార్చి 16, ప్రభాతవార్త**

మైదుకూరు లోని బద్వేల్ రోడ్ లో గల శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళా శాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శ్రీ అమర జీవి పొట్టి శ్రీరా ములు జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దుగ్గిరెడ్డి ఓబుల్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన అసువులు బాసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆ మహానుభావుడి జయం తి మన కళాశాలలో చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమనేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయం, త్యాగం వృథాకావన్నారు. పొట్టి శ్రీరాములు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆద ర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ జగదీష్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## చలో విజయవాడ విజయవంతం చేయండి

**పీలేరు, మార్చి 16 ప్రభాతవార్తః**

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం సిబ్బంది స్కూల్ స్వీపర్లు, ఇతర స్కీం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 17వ తేదీ ఏఐటీయూసీ తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా వైసీపీ అధికారం లోకి వచ్చిన తక్షణమే అంగన్‌వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా రూ.వెయ్యి అదనంగా వేతనాలు అమలుచేయడం జరుగుతుందన్నారు. కానీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండు చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు చాలా తక్కువగా ఉన్నాయని పెంచాలని అన్నారు. అనేక సంవత్సరాలుగా సేవలు చేస్తున్నా ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచుతూ ఈవో విడుదల చేయాలని డిమాండు చేశారు. శుక్రవారం విజయవాడలో జరిగే మహా ధర్నాకు స్కీం కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నీట్‌లో మెరిసిన ఆణిముత్యం

**మైదుకూరు మార్చి 16, ప్రభాతవార్త**

నీట్ లొ మంగళవారం విడుదల చేసిన పిజి ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన ఆణిముత్యం గంగిరెడ్డి కేశవ రేణుక. ఈమె మైదుకూరు మున్సి పాలిటీ పరిధిలో నివాసముంటున్న సాధారణ రైతు గంగిరెడ్డి చెన్నారెడ్డి, గంగిరెడ్డి శారదల కుమార్తె. ఈమె కర్నూలు ప్రభుత్వ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఈజీ నీటిలో 643 మార్కులు సాధించి ఆల్ ఇండియాలో 527వ ర్యాంక్ సాధించింది. నీట్ పిజి లొ ర్యాంకు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని రేణుక తల్లిదండ్రులు చెన్నారెడ్డి, శారద తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతితోనే అధిక దిగుబడి

**వాల్మీకిపురం, మార్చి 16 ప్రభాతవార్త ఃి**

ప్రకతి వ్యవసాయ పద్ధతిలో పండిం చిన దిగుబడులతోనే మనిషికి ఆరోగ్యం సాధ్యమవుతుందని అందు కే రైతులు పండించిన ప్రకతి ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి గిరాకీ ఉంటుందని ప్రకతి వ్యవసా యం జిల్లా ప్రాజెక్టు మేనేజరు యశోదమ్మ అన్నారు. గురువారం మండలంలోని టి.సాకిరేవుపల్లెలో రైతులు ప్రకతి వ్యవసాయం పద్ధతిలో సాగుచేసిన వరి, కూరగాయలు పంటలను ప్రకతి వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు సాగుచేసిన పొలాలను ఆమె పరిశీలిం చారు. ఈసందర్భంగా ప్రకతి వ్యవసాయ సాగు రైతులు ఆచరించాల్సిన మెలు కువలు, సాగుపై సలహాలు, సూచనలు అందించారు. ప్రకతి వ్యవసాయ సాగు పద్ధతిలో లభ్యమయ్యే దిగుబడుల ప్రయోజనాలు, మార్కెట్‌లో వీటికి ఉన్న డిమాండును సైతం ఆమె రైతులకు వివరించారు. రాబోవు రోజుల్లో ఈతరహా వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ బ్బంది స్వాతి, శ్రీనివాసులు, రెడ్డిబాషా, సావిత్రి పెద్ద రెడ్డెయ్య, వినోద్, భాస్కర్‌రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

**వాల్మీకిపురం,మార్చి 16 ప్రభాతవార్తఃి**

ఆంధ్రరాష్ట్ర సాధనకోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి 58 రోజులు దీక్ష అనంతరం కన్నుమూసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ప్రిన్సి పాల్ మొహరున్నీసీ బీబీ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో గురువారం స్థానిక జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ ఆయన జీవితంలో ఆటుపోట్లు ఎదురై 1928 తన భార్య బిడ్డ మరనించారని జీవితంపై వైరాగ్యంతో ఉద్యోగానికి రాజీనామా చేసి గాంధీజీతో కలిసి ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్య మాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారన్నారు. అంతేకాకుండా ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని కొనియాడారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు రామ లక్ష్మమ్మ, కల్పన, రేఖ. దీపిక, గౌతమి, శ్రావణి, వినయ, లావణ్య, సరస్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**కలకడ, మార్చి 16 ప్రభాతవార్తఃి**

మండలంలోని దిగువతాండా గ్రామంలో నివాసం ఉంటున్న అంజేష్‌నాయక్ భార్య స్వాతి భాయ్ అనే మహిళపై అదే గ్రామంలో నివాసం ఉంటున్న చంద్రశేఖర్ నాయక్, సునీల్‌నాయక్ అనే ఇద్దరు వ్యక్తులు పాత కక్షలు మనసులో పెట్టుకుని గురువారం స్వాతిబాయ్ ఇంటి వద్దకు వెళ్లి ఆమెను ఇంటి నుంచి బయటకు తీసుకువచ్చి నానా దుర్భాషలాడి కర్రలతో దాడిచేసి రక్తగాయాలపాలు చేశారన్నారు. ఈవిషయమై అంజేష్‌నాయక్ కలకడ పోలీసు స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సునీల్ నాయక్, చంద్రశేఖర్‌నాయక్‌లపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**కలకడ, మార్చి 16 ప్రభాతవార్తఃి**

మండలంలోని బాటవారిపల్లె గ్రామ పంచాయతీ బీసీ కాలనీలో నివాసం ఉంటున్న మాధవ అనే వ్యక్తి మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఉన్నాడనే విషయంపై అతని సోదరుడు అతని తల్లి మందలిం చారనే మనస్థాపంతో కలికిరి మండలం కే.రెడ్డివారిపల్లె చింతమాకులపల్లె గ్రామానికి చెందిన మాధవ అనే వ్యక్తి గురువారం పురుగుల మందు తాగి మతిచెందాడని విషయమై రామయ్య కుమారుడు ఆదినారాయణ కలకడ పోలీసు స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ రమేష్, శ్రీనివాసులు తెలిపారు.

## మసీదు ప్రహరీ నిర్మాణాలకు నిధులు మంజూరు

**పీలేరు,మార్చి 11 ప్రభాతవార్తఃి**

పంచాయతీ పరిధిలోని ఆక్సా మసీదు ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరుచేసినట్లు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలతో పాటు ముస్లిం మైనారిటీ కమిషన్ కమిషన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మైనారిటీ పెద్దలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపినట్లు ఆయన తెలిపారు. వేసవికాలం సమీపిస్తుండటం తాగునీటి సమస్య గ్రామంలో తలెత్తడంతో గ్రామంలోని అన్ని వార్డులలో తాగునీటి సమస్య లేకుం డా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారితో పాటు నేను కూడా వార్డులలో పర్యటిస్తూ తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కషిచేస్తున్నామని సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు.

## గణిత ఒలంపియాడ్ పోటీలలో రాష్ట్రస్థాయిలో 10 ర్యాంకు

**కేవి.పల్లె, మార్చి 16 ప్రభాతవార్తఃి**

మండలంలోని గ్యారంపల్లె గురుకుల పాఠశాలకు చెందిన జీవన్‌కుమార్‌కు గణితం ఒలంపియాడ్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో పదవ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. ఈనెల 15వ తేదీ గుంటూరులో రాష్ట్ర స్థాయి గణిత ఒలంపియాడ్ పోటీలు నిర్వహిం చారు. ఈపోటీలలో జీవన్‌కుమార్ రాష్ట్ర స్థాయిలో 10వ స్థానం సాధించడం హర్షణీయమన్నారు. జీవన్‌కుమార్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎన్నికల కోడ్ అతిక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త :**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను అతిక్ర మిస్తూ ఒ పక్క అధికార పార్టీ వైసిపి నాయకులు ఇష్టానుసారం వ్యవహరిస్తు న్నారని గురువారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌కు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ రాజంపేట ఎంపి అభ్యర్థి గంటా నరహరి అనుచరులతో కలసి కలెక్టర్, ఎస్పి హర్షవర్ధన్‌రాజులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అధికార పార్టీ ఒకలా, ప్రతి పక్షాలకు మరొలానా ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. అధికారపార్టీ నేతలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అధి కారులకు ఒత్తాసు పలకడంపై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నట్లుగా ఉంద న్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ఎంపి మిథున్‌రెడ్డి తంబళ్ళపల్లెలో ఏ విధంగా తిరిగారని ప్రశ్నించారు.

## కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరించిన బడ్జెట్

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ**

**మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త :**

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ తలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అభివృద్ధి నిల్-అప్పుల్ ఫుల్ అన్నట్లుగా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు. ఉపాధి పెంపుదలకు, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి, ఇతర అభివృద్ధి కార్యక్రమా లకు వెచ్చించిన ధనం ఏమాత్రం లేదన్నారు. నిరుద్యోగులకు ఈ బడ్జెట్ లో ప్రభుత్వం మోసం చేసిందన్నారు. నవరత్న పథకాలు తప్పా కొత్త పథ కాలు లేవన్నారు. గ్రామీణ, పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాం యించడంలో ప్రభు త్వం వైఫల్యం చెందిందన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటా యించలేదన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

**మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త :**

పట్టణంలోని యూత్ క్లబ్ కరాటే నిర్వాహకులు డాక్టర్ ఏఆర్.సురేష్ ఆధ్వ ర్యంలో పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రిని ఉచితంగా అందజేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి చేతుల మీదుగా పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భం గా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రిని అందజేసి ఏఆర్.సురేష్ దాతృత్వాన్ని చాటుకొన్నారన్నారు. హోప్‌మున్సిపల్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థిగా ఉన్న ఇతను పదవతరగతి పరీక్షలు రాసే సమయంలో విద్యాసామాగ్రిని అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.విజయలక్ష్మి, ఉపాధ్యా యులు సురేష్, మోహన్, వసంత పాల్గొన్నారు.

## వెలుగు స్కూల్‌లో పొట్టి శ్రీరాముల జయంతి

**మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని కోళ్ళబైలు పంచాయితీ అమ్మచెరువుమిట్ట నందుగల వెలుగు ప్రత్యేక పాఠశాలలో గురువారం వాసవిక్లబ్, వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యం లో పొట్టి శ్రీరాముల జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వాసవి ఇంటర్‌నేషనల్ క్లబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుంకు చంద్రశేఖర్, అధ్యక్షులు బిఏ.క్రాంతిరేఖ, బి.నరేంద్రలు విచ్చే శారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం వెలుగు వృద్ధాశ్రమంలో బ్రెడ్డు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ వెలుగు స్కూల్‌లో చేస్తున్న సేవలు అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వాసవీక్లబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– టీడీపీ రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నాగ మునిరెడ్డి డిమాండ్**

**సిద్దవటం, మార్చి 16, ప్రభాతవార్త:**

రైతులు పూర్తిగా నష్టపోయారని ఇన్సూరెన్స్ వచ్చే విధంగా మామిడి రైతులను ఆదుకోవాలని ఎన్ని మందులు పిచికారి చేసినా మామిడి పంటల్లో నిలబడడం లేదని అధికారులు రైతుల పక్షాన నిలబడి మామిడి రైతు కుటుం బాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క, రైతు లేనిదో రాజ్యం లేదు అంటున్నారు మరి మామిడి రైతుల పరిస్థితి ఏమిటని పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీరు రైతులకు న్యాయం చేయకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వచ్చేది మా ప్రభుత్వమే అని రైతులకు మా ప్రభుత్వం వచ్చాక న్యాయం చేస్తామని ప్రతి రైతు కుటుంబం చిరునవ్వుతో ఉండాలని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ అధికార పార్టీ మామిడి పంటల రైతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అండ్లూరి చిన్నపురెడ్డి, మామిడి రైతులు సంజీవరెడ్డి, ఓబులరెడ్డి, సాంబశివారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామిరెడ్డి, దుంపల ఓబులరెడ్డి, ఎం.కృష్ణమూర్తి, లక్ష్మి నరసయ్య పాల్గొన్నారు.

## పేదకుటుంబానికి చేయూత

**సిద్దవటం, మార్చి 16, ప్రభాతవార్త:**

మాధవరం-1 గ్రామానికి చెందిన మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ మానవత్వం చాటుకుంది. మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలోని మలినేని పట్నం గ్రామంలో నివాసం ఉంటున్న ఓబిలి సలీం అనే వ్యక్తికి ఇటీవల ప్రమాద వశాత్తు విద్యుదాఘాతానికి గురై వెన్నుముక దెబ్బతిని అనారోగ్యంతో బాధ పడుతూ సంవత్సర కాలంగా మంచానికే పరిమితం అయ్యాడు. వైద్యం కోసం ఇప్పటికే దాదాపు రూ.10లక్షల వరకు ఖర్చు చేశామన్నారు. అయినా ఫలితం లేదని ఇప్పుడు పూట గడవడం లేదని ఇబ్బందిగా ఉందని భార్య, పిల్లల్ని పోషించుకోవడం భారమైందని దిక్కు తోచని స్థితిలో మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించారు. వారు మానవత్వంతో స్పందించి దాతల సహకా రంతో దాదాపు రూ.40వేల వ్యయంతో లక్కమనేని రాంబాబు సహకారంతో రూ.23వేలు విలువ చేసే దోశ పిండి మిషన్, మరికొంత మంది మిత్రుల సహకారంతో రూ.17వేలు విరాళాలు సేకరించి రూ.5వేలతో చిన్నపాటి అంగడి, రూ.8వేలు నిత్యావసర వస్తువులు, బియ్యం, రూ.3వేలు విలువ చేసే డైపర్లు బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ మా సంస్థ సభ్యులు, మిత్రుల సహకారంతో కుటుంబ పోషణ జరిగేలా ఉపాధి కల్పిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఈ సహాయం చేశామన్నారు. కార్యక్రమంలో మన ఊరి కోసం సంస్థ సభ్యులు పుత్తా శ్రీనివాసులు, ఉప్పల రామకృష్ణ, ఎస్.కె. వెంగయ్య, పుత్తా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి సుభాష్ సేవలు అభినందనీయం

**ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు**

**బద్వేలు అర్బన్, మార్చి 16 ప్రభావార్త**

గత 7 సంవత్సరాలుగా బద్వేలు ప్రాంతంలో నిరు పేదరికంలో ఉన్నటు వంటి ఆర్యవైశ్యులకు అనేక రకాలుగా చేయూతనివ్వడంలో వాసవీ క్లబ్ అధ్యక్షుల నుండి గవర్నర్ స్థాయి వరకు ఎంతో నిబద్ధతగా పనిచేసిన కొండపల్లి సుభాష్ సేవలు అభినందనీయం అని ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ సెక్రటరి ఉరిమి శ్రీనివాసులు, మాజీ ట్రెజరర్ భూపాలం నాగరాజారావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ మాలేపాటి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా చిన్న సుబ్బారావు మాట్లాడుతూ నిరంతరం సేవలో కొనసాగుతున్న వారిని ఆదర్శంగా తీసుకొని నిరపేద ఆర్యవైశ్యులకు చేయూతనిచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. అనంతరం కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ సేవలను గుర్తించి వారి కుటుంబ సభ్యులను పలువురు కమిటీ సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ కమిటీ సభ్యులు దిండుకుర్తి సుబ్బరాయుడు, కొప్పరపు శ్రీనివాసులు, వడ్లపూటి నాగభూషణం, సి.వి.నాగేశ్వరరావు, పెసల వెంకటేశ్వర్లు, బెస్తమళ్ళ సునీల్ కుమార్, మాకం సుధాకర్, గుబ్బా వెంకటేశ్వర్లుతో పాటు పలువురు మాజీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

**దువ్వూరు, మార్చి 16, ప్రభాతవార్త:**

బాలికలు రక్తహీనత లేకుండా ఉండా లంటే పౌష్టికాహారం తీసుకోవా లని దువ్వూరు వైద్యాధికారులు డా.సమీరా, సురేష్‌బాబులు తెలిపారు. గురువారం స్థానిక పీహెచ్‌సీ నందు ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బాలికల విద్య, పౌష్టికాహారం, సరైన వివాహ వయసులో పెళ్లి చేయాలని, యుక్త వయసులో బాలికలు, గర్భవతులు, పాలిచ్చే తల్లులు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. అప్పుడే మహిళలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఆరోగ్య కుటుంబ విధానం గురించి మార్చి 24న ప్రపంచ టీబీ దినం సందర్భంగా వ్యాధిగ్రస్థులకు సక్రమంగా మందులు మింగించడం, వారిని చైతన్య పరిచి ఆసుపత్రికి పంపాలన్నారు. నోటి దుర్వాసన, నోటికి సంబం ధించిన వ్యాధులు రాకుండా నివారించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజయకుమారి, వైద్యసిబ్బంది శివరామయ

## యువజన క్రాంతి సదస్సుకు సుమంత్

కడప వైద్యవిభాగం, మార్చి 16, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ యువ జన కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన జిల్లా అధ్యక్షులకు వైజాగ్ లో రెండు రోజుల శిక్షణ సదస్సులు నిర్వ హించారు. జిల్లా నుంచి యువ జన కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన బండి సుమంత్ రెండు రోజుల సదస్సులో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల రాజకీయానుభవంతో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా విజయం సాధించడం సంతోషాన్నిచ్చిందన్నారు. జిల్లా నాయకుల సహకారంతో ముందుకు వెళ్తానన్నారు. కొత్తగా ఎంపికైన జిల్లా అధ్యక్షులకు రెండు రోజుల శిక్షణ సదస్సులో పాల్గొనడం నూతన ఉత్తేజాన్ని కల్పించిందని రాష్ట్ర అధ్యక్షుడు గిదుగు రుద్రరాజు, ఏపీ ఇన్‌ఛార్జి సీనియర్ నాయ కులు మేయప్పన్, క్రిస్టఫర్ సూచనలు, సలహాలతో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ విభాగం యువజన కాంగ్రెస్‌ను శక్తివంచన లేకుండా కృషి చేసి తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రెండు రోజుల సదస్సులో యువజన కాంగ్రెస్ ప్రారంభి చినప్పటి నుంచి ఇప్పటి వరకు పలువురు నాయకులు చేసిన అభివృద్ధిని నూతన ఉత్తేజాన్ని వివరించారని ఈ సదస్సులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## మామిడి తోటలలో సస్యరక్షణ

– ఉద్యానశాఖాధికారి జయభరత్‌రెడ్డి

సిద్దవటం, మార్చి 16, ప్రభాతవార్త:

మండలంలోని టక్కోలి గ్రామంలో గురువారం రైతులు సాగు చేసిన మామిడి తోటలను ఉద్యాన శాఖాధికారి జయ భరత్‌రెడ్డి పరిశీలించారు. మామిడి తోట లో సస్యరక్షణ గురించి ఆయన మాటా ్లడుతూ ఎక్కువ రైతులు మామిడి తోటల లో మామిడి పింద గోలికాయ నుంచి నిమ్మకాయ సైజులో మామిడి కాయలు ఉన్నాయని డిసెంబర్‌లో పూతకు వచ్చిన తోటలలో దిగుబడి ఆశాజన కంగా ఉందని కొన్ని మామిడి తోటలలో మంచు వలన పూత కొంచెం ఆలస్యంగా ఫిబ్ర వరిలో రావడం జరిగిందన్నారు. అటువంటి తోటలలో పెరుగుతున్న ఉష్ణో గ్రతల కారణంగా పూత పిందె రావడం గమనించడం జరిగిందన్నారు. పెరుగు తున్న ఉష్ణోగ్రతను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులందరూ తగిన నీటిని మరియు ఎరువులను చెట్లకు అందించాలన్నారు. గోలీకాయ సైజులో మామిడి పిందె ఉన్న ప్పుడు ఒక చెట్టుకు ఒక కిలో యూరియా 750 గ్రాములు పొటాష్ వేయా లన్నారు. పూత పిందె రాలడం అరికట్టడానికి మల్లీకే 10 గ్రాములు బోరాన్ 1.5 గ్రాములు లీటరు నీటలికి కలిపి పిచికారి చేయాలన్నారు. చాలా తోటలలో బంక తెగులు, ఆకుల పైన గమనించడం జరిగిందన్నారు. బంక నివారణకు సూపర్ కాప్పిడర్ 0.4 మిల్లీ లీటర్లు లేదా బూసాపుజన్ 2 మి.లీ లీటరు నీటికి పిచికారి చేస్తే నివారించవచ్చన్నారు. ఈగ నివారణకు బుట్టలు ఏర్పాటు చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే అసిస్టెంట్ వంశీ మామిడి రైతులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో సుజనశ్రీ రాష్ట్రస్థాయి గుర్తింపు

పీలేరు, మార్చి 16 ప్రభాతవార్తః

పీలేరుకు చెందిన బండి సుజనశ్రీకి ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు లభించింది. పీలేరు ప్రజాశక్తి డివిజన్ ఇన్‌చార్జి బండి రామచంద్ర రెండవ కుమార్తె చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. 2022 సంవత్సరానికి మంగళగిరిలోని ఏపీ ఏఎంటీ నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో తాను రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంకు సాధించింది. ఈసందర్భంగా గుంటూరు ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం లోని అబ్దుల్ కలాం ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్య క్రమంలో ఏపీఏఎంటీ ప్రెసిడెంట్ శ్రీనాథ్ చేతులు మీదుగా సుజనశ్రీ ప్రశంసాపత్రం అందుకున్నందు కున్నారు. పలువురు విద్యార్థిని సుజనశ్రీని అభినందించారు.

## సగరులకు దుర్గ గుడి ఛైర్మన్ పదవి ఇవ్వడం హర్షణీయం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త

విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గమ్మ గుడి పాలక మండలి ఛైర్మన్ పదవి సగర కులానికి చెందిన కర్నాటి రాంబాబు కు కేటాయించడం ఆనంద కరమని సగర సంఘం కడప జిల్లా అధ్యక్షుడు మాదాసు మురళీ పేర్కొ న్నారు. గురువారం స్థానిక సగర సంఘము కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండవ ఆధ్యాత్మిక దైవ క్షేత్రమైన విజయవాడ దుర్గమ్మ గుడి కి కర్నాటి రాంబాబు ను ఛైర్మన్ గా నియమించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సగర సంఘము ఆధ్వ ర్యంలో 19 వ తేదీ ఆదివారం ఉదయం విజయవాడలో గల తుమ్మల పల్లి కాలక్షేత్రం లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కావున కడప జిల్లా సగర కులస్థులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే విధం గా ఈ ప్రభుత్వం సగర లకు చట్ట సభల్లో అవకాశం కల్పిస్తామని మాట ఇవ్వడం జరిగిందని కావున రాబోవు ఎన్నికల్లో సగర కులస్థుల ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, సగర కులస్థులను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలని ఈ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సమావేశంలో కడప జిల్లా గౌరవ సలహా దారుడు జోడు విశ్వ ప్రసాద్, ఉపాధ్య క్షులు, వంగనూరు లక్ష్మీ నారాయణ, కార్యదర్శి రెడ్డిపల్లి ఆంజనేయలు, యువజన అధ్యక్షులు ఎక్కలూరు సురేష్ పాల్గొన్నారు.

## 19న కవిత్రయ కళా వైభవం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త

పట్టణంలోని నందన వనం కళా నాట్య మండలి వారి ఆధ్వర్యంలో జార్జి కారొనేషన్ క్లబ్ వారి సౌజన్యంతో 19వ తేదీ ఆదివారం కవి త్రయ కళా వైభవం కార్యక్రమం నిర్వ హిస్తున్నామని నిర్వాహకులు రామసుబ్బారెడ్డి, జింకా సుబ్రమణ్యం తెలి పారు. గురువారం స్థానిక ట్రెన్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆది వారం ఉదయం 10 గంటలకు జార్జ్ క్లబ్ నందు కవితా వైభవం సభా కార్య క్రమం నిర్వహిస్తు న్నామని కార్యక్రమంలో సభాధ్యక్షులుగా చక్రాల లక్ష్మీ కాంత రాజారావు, ముఖ్య అతిథులుగా నరాల రామారెడ్డి, డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, రాధాశ్రీ, సహదేవుడు, సురభి శంకర శర్మ, వెంకటేశ్వర్లు, రామ సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, యంగన్న, రామన్న, ప్రభుకుమార్ పాల్గొంటున్నారని వివ రించారు. సాహిత్యాభిమానులు పాల్గొనాలని కోరారు.

## జోరుగా వడగళ్ల వాన

రామసముద్రం మార్చి 16, ప్రభాతవార్త

రామసముద్రం మండలంలో జోరుగా వడగళ్ళ వర్షం, వడగళ్ళ వర్షం పడడంతో రైతులు దిగులు చెందు తున్నారు, టమోటా, మామిడి రైతులు వడగళ్ళ పడ డంతో పూత, పింది రాలడంతో రైతులు తీవ్రంగా నష్ట పోయారు, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుం టున్నారు.

## పఠాన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

పఠాన్ కార్పొరేషన్ సాధన జేఏసీ

కడప ఏడురోడ్లు, మార్చి 16, ప్రభాతవార్త:

నగరంలోని ఆప్‌కి ఆవాజ్ కార్యా లయంలో పఠాన్ కార్పొరేషన్ సాధన జేఏసీ సభ్యులు పఠాన్ అసరా అలీఖాన్ పఠాన్ రఫీఖాన్, పఠాన్ ఖాదర్ ఖాన్, పఠాన్ ఆరీఫ్‌ఖాన్, పఠాన్ అన్సర్‌ల ఆధ్వ ర్యంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సమానత్వం కల్పించినట్లు పఠాన్‌లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడమైందన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల జనాభా ప్రాతి పదికన షేక్‌ల తరువాత పఠాన్లే అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, ఉపాధి రంగాల్లో చాలా వెనకబడి ఉన్నామన్నారు. నాలు గు శాతం రిజర్వేషన్లు జాబితాలో పఠాన్లకు చోటు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

– ఏఎస్‌డబ్ల్యూఓ రఘురామయ్య

లక్కిరెడ్డిపల్లె, మార్చి 16, ప్రభాతవార్త:

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏఎస్‌డబ్ల్యూఓ రఘురామయ్య పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లెలోని ఎస్సీ బాలుర బాలిక ల వసతి గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 10వ తరగతి విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళల్లో స్టడీ నిర్వహించి మంచి ఫలితాల కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన మెటీరియల్ సద్వి నియోగం చేసుకొని మంచి ఫలితాల కోసం కృషి చేయాలన్నారు. ఎస్సీ వసతి గృహాల్లో చదివిన విద్యార్థులు మంచి అధికారులు అయ్యారని కష్టపడి చదివి ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో హెచ్ డబ్ల్యూఓలు శ్రీనివాసులు, రమేష్‌బాబు, లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో వైద్యానికి పెద్ద పీట

కడప కార్పొరేషన్, మార్చి 16, ప్రభాతవార్త:



2023-24 వార్షిక ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో వైద్య రంగానికి పెద్ద పీట వేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైద్య విద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డా.ఐ. శివ నాయక్ అన్నారు. వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షే మం కోసం రూ.15, 882 కోట్లు నిధులు కేటాయిం చడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గురువారం కడపలో విలేకరు లతో డా.శివ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక వైద్య సేవలలో దేశంలోనే ఏపీ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని కొనియాడారు. ప్రత్యేక వైద్య బృందంచే విలేజ్ క్లినిక్‌ల ద్వారా పల్లె నివాసస్థులకు వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతోందన్నారు. ఆసుపత్రుల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీంలు ప్రైవేటు ఆసుపత్రుల్లో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు.

## రక్షణ ఆధ్వర్యంలో చలివేంద్రం

కడప కార్పొరేషన్, మార్చి 16, ప్రభాతవార్త:

రక్షణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థా పకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్ ఆధ్వర్యంలో స్థానిక మాసాపేటలో చల్లని మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పల్లె కొండు ఏసురత్నం, సోషల్ వెల్ఫేర్ వార్డెన్ పల్లెకొండు జగన్ మోహన్ రావు, ఎల్‌ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జలతోటి ప్రసాద్‌బాబులు చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లల కు పరీక్షల సమయంలో వారి దాహం తీర్చడానికి ఈ చలివేంద్రం ఉపయోగ పడు తుందన్నారు. కార్యక్రమంలో రక్షణ గౌరవ అధ్యక్షులు జలతోటి శాంతకుమారి, పల్లె కొండు సుహాసిని, రక్షణ ప్రధాన కార్యదర్శి జలతోటి అమృత పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 122వ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు మార్చి 16, ప్రభాతవార్త

స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 122 వ జయంతి సందర్భంగా పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, మాజీ సైమానిక దళ అసిస్టెంట్ ఇంజ నీరు వెంకట కొండయ్యలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ 1901 సంవత్సరంలో జన్మం చినపొట్ట శ్రీరాములు 1930లో ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొని జైలు కెళ్ళారని మహాత్మా గాంధీ అనానయుడిగా సత్యం, అహింసలు హరిజనోద్ధరణకు పాటుపడ్డారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి అసువులు బాసి అమరజీవిగా ఖ్యాతి గడించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, రమణారెడ్డి గిద్దలూరు శ్రీని వాసులు, రవిచంద్ర, ప్రభాకరరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లిని దర్శించుకున్న జగన్‌మెహన్‌రాజు

ఒంటిమిట్ట, మార్చి16,

ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఒంటిమిట్టలో జరిగిన గంగ మ్మ తల్లి జాతరలో రాజం పేట తెలుగుదేశం నాయకు డు చమర్తిజగన్‌మెహన్‌రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఆమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జాతర నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికారు. ఆలాగే మండలంలోని రాచపల్లి,మలకాట్‌పల్లిలో జరిగి జాతరలో పాల్గొన్ని ఆమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంటమిట్టలో పసుపులేటి వెంకటరమణ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఆలాగే మల కాట్‌పల్లిలో శివారెడ్డి ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలోరాష్ట్ర కల్లు గీత కార్మికులు కార్పోరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య, మండల టిడిపి మాజీ ఆధ్యక్షుడు మామిడి శ్రీనివాసులు,టిడిపి నాయకులు చలమయ్యయాదవ్, లక్ష్మినారాయణనాయుడు, హరీంద్రనాద్‌రెడ్డి, శ్రీహరి, బోగశంకరయ్య, పసుపులేటి మల్లికార్జున,టిడిపి రాచపల్లి గ్రామ కమిటి ఆధ్యక్షుడు సురేష్‌రాజు, శంకర్‌రాజు, లక్ష్మిరమణరాజు, ప్రహ్లాదరాజు, సతీష్ కుమార్‌రాజు, బోడిచెర్ల శ్రీనివాసులు, శరత్‌రెడ్డి, గురురాజు, షేక్ రంతుల్లా, షాహాషేన్, వినోద్‌రెడ్డి, మహేంద్రా తదితరులుపాల్గొన్నారు.

## 18న ప్రత్యేక లోక్ అదాలత్

తంబళ్లపల్లె, మార్చి 16, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె న్యాయస్థానం పరిధిలోని కక్షిదారులు తంబళ్లపల్లె న్యాయ స్థానంలో ఈనెల 18న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవా లని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఉమర్ పరాగ్ ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ సమస్యలు, 498 ఐపీఎస్, ఎంసీ, డీసీ కేసులు, రాజీ మార్గంలో పరిష్కరిస్తామని ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఉమర్ పరాగ్ తెలిపారు.

## పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి

ముద్దనూరు మార్చి 16, ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్షను చేపట్టి, ప్రాణాలు సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేని వని, ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యా లయంలో, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లను అర్పించారు. ముద్ద నూరు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రమేష్, శ్రీనివాసులు, పెద్దన్న పాల్గొన్నారు.

## బుగ్గన బడ్జెట్‌తో అభివృద్ధి సాధ్యం కాదు

– కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు

కడప వైద్యవిభాగం, మార్చి 16, ప్రభాతవార్త:

బుగ్గన ప్రవేశపెట్టిన 2023-24 ఆర్థిక సంవ త్సర బడ్జెట్ వల్ల రాష్ట్ర అభివృద్ధి ఏమాత్రం జరగదని, కేవలం సంక్షేమానికి మాత్రమే కొద్దిగా ప్రాధాన్యత ను ఇచ్చారని కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు అన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం 20వేల కోట్లు కేటాయించి ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధి బయటపడి ఉండేదన్నారు. పోలవరానికి పూర్తి స్థాయి నిధులు కేటాయించకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కడప బెంగళూరు రైలు మార్గానికి కనీసం రాష్ట్ర వాటా కింద రూ.10వేల కోట్లు అయినా కేటాయించి ఉండాల్సిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి జరగకుండా కేవలం సంక్షేమంపై దృష్టి పెట్టడం శోచనీయ మన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగులుగానే మిగిలిపోతారన్నారు. ఇప్పటికైనా కడప జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రిని కోరారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగధనుడు

కడప వైద్యవిభాగం, మార్చి 16, ప్రభాతవార్త:

కడప నగరంలోని గోకుల్ సర్కిల్ వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని పుర స్కరించుకొని గురువారం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలిని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు ఘటించి అనంతరం మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని ఈ రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమర నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను తునప్రాయం గా భావించి అసులు బాశారని ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అంతేకాకుండా తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం అనితరసాధ్యమన్నారు. ఆంధ్రులు అభివృద్ధిని సాధించి దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టినప్పుడే శ్రీరాములు గారి ఆత్మార్పణకు విలువ చేకూరుతుం దని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండా రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, పార్లమెంటు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వినోద్‌కుమార్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి రవిశం కర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు, సి.ఎస్.నాసర్ అలీ, తెలుగు యువత నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, పార్లమెంటు బీసీ నాయకుడు రెడ్డయ్య యాదవ్, ఆర్యవైశ్య సంఘం కడప నగర అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సతీష్, యువజన అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షులు మురళీ, కమిటీ సభ్యులు పేదలకు అల్పాహారం అందజేశారు.

## చదువుతో పాటు ఆధ్యాత్మికతను అలవరుచుకోవాలి

కడప ఏడురోడ్లు, మార్చి 16, ప్రభాతవార్త:

నగరంలోని అల్మాస్‌పేటలో ఉన్న మదరసా సిరాజుల్ ఉలూంలో నగరంలో జరిగిన నాతీయ కాంపిటీషన్‌లో 2వ బహు మతి అందుకున్న విద్యార్థి ఉమర్ ఫరూక్‌ను మదరసా కరస్పాండెంట్ మౌలానా ముఫ్తీ సయ్యద్‌షా బక్తియా రుద్దీన్ ఖాద్రి సాహెబ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు చిన్ననాటి నుంచే చదువుతో పాటు ఆధ్యాత్మికాన్ని అలవర్చు కోవాలన్నారు. తమ మదరసాకు చెందిన విద్యార్థికి 2వ బహుమతి రావడం హర్షనీయమన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవా లన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు షేక్ అమీన్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

కమలాపురం, మార్చి 16, ప్రభాతవార్త:

మండలంలో 15వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరుగు తున్నాయి. డా.బీఆర్ అంబే ద్కర్ గురు కులం సీఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8.30 గంటలకే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించారు. గురుకులంలో 228 మందికి గాను 220 మంది, డిగ్రీ కళా శాలలో 255 మందికి గాను 245 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద సీఐ సత్యబాబు, ఎస్సై చిన్న పెద్దయ్య స్వయంగా పర్యవేక్షించి సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రం లో ఆరోగ్య సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచారు.

### ఉచిత ఆర్టీసీ బస్సు..

సీఎస్ఎస్ఆర్ఎం కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. పరీక్షలు జరిగే తేదీల్లో ఇది వర్తించనుంది.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

కమలాపురం, మార్చి 16, ప్రభాతవార్త:

స్థానిక పొట్టి శ్రీరాములు వీధిలో గురువారం పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమి తి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పమాల సమర్పించి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా సభ్యులైన రెడ్డి సురేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళితులకు ఆలయ ప్రవేశం కొరకు నాలుగు సంవ త్సరాలు పాటు పోరాడి దళితులకు సాంఘిక న్యాయం చేకూర్చిన సమతావాదని, కొనియాడారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలు అర్పించారని ఆయన కు వెంటనే భారత రత్న అవార్డును ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### రాజధానిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయాలి

58 రోజుల పాటు నిరాహారదీక్షతో ప్రాణత్యాగం చేసి ఆంధ్రరాష్ట్రాన్ని సాధిం చిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని రాజధాని అమరావతిలో వెంటనే ఏర్పాటు చేయాల్సిందిగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి వెంకట రమణయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంబటి సురేష్, బచ్చు సుబ్రమణ్యం, బచ్చు సుదీర్ కృష్ణ, చంద్రశేఖర్, ఆర్యవైశ్య సభ్యులు, వాసవీ మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు మౌలిక వసతులు కల్పించాలని ఇన్సాఫ్ జిల్లా కార్య దర్శి యస్.యం షరీఫ్ నేతృత్వం లో ఇన్సాఫ్ నాయకులతో కలిసి ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై మౌలిక వసతులు ఎలా వున్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో త్రాగు నీటి ట్యాకు వద్ద డైనేజి పైపులైను లీకులు ఎక్కువగా వున్నందున మురికి నీరు మంచి నీటిలో కలిసే అవకాశము వుందని, ఈ నీరురోగులు త్రాగడంవల్ల కొత్త రోగాలబారిన పడే అవకాశం వుందని అన్నా రు. ఆసుపత్రి ఆవరణంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద నీరు నిలిచి జమ్ము పెరిగి ఉందని, నెమ్ము ప్రదేశం లో విద్యుత్ ప్రవాహం జరిగితే ప్రానాపాయం జరిగే అవకాశం వుందని, ఆక్సిజన్ గోడౌన్ వద్ద మురికి నీరు,తెగిన విద్యుత్ వైర్లు చాలా ప్రమాదకరంగా వున్నాయని ఆసుపత్రిలో వార్డులలో పేషెంట్లకు త్రాగునీరు అందించాలని బాత్రూంలు శుభ్రంగా వుంచాలని గర్భవతులకు ప్రసవ సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని త్రాగునీటి వసతులు లేవని ప్రభుత్వ ఆసుపత్రిలో పర్య వేక్షణ అలసత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. వెంటనే వీటిపై శ్రద్ధ చూపాలని బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ప్రభు త్వాసుపత్రిల మీద నమ్మకం కలిగేలా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టా లని సరిపడ డాక్టర్లు, సిబ్బంది నియామక ప్రక్రియ చేపట్టాలని సిబ్బం ది నియామకం చేపట్టి మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమా

## జగన్ గారూ.. కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల ఎందుకింత వివక్ష?

- కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

రాయచోటి రూరల్, మార్చి 16, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల ఎందుకింత వివక్ష అని ఏపీ డీఎస్సీ కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎర్రపురెడ్డి విశ్వనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆవనద వ్యక్తం చేశారు. వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో 2019 నందు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను అర్హత సర్వీసెస్ పరిగణలోకి తీసుకొని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని మరిచారా లేక నమ్మకం పెట్టుకోని ఉన్న డీఎస్సీ కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగులను మోసం చేయాలని చూస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. మేనిఫెస్టో ప్రకారం రెగ్యులర్ చేయకుండా కాలయాపన చేయవద్దని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు మీ మాట మీద నమ్మకంతోనే రెగ్యులర్ కాకుండానే రిటైర్మెంట్ కావడం, ఏకంగా మరణించడం, ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు పొందకుండా అన్ని విధాలా మోసం చేయడం రీవాజుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు.

## అమరజీవి సేవలు చిరస్మరణీయం

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

బద్వేలు అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త :

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని గురువారం సిద్దవటం రోడ్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేపట్టి, పూలమాల వేసి ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ స్టేట్ లీగల్‌సెల్ అడ్వైజర్, అమ్మ వారిశాల కమిటీ గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్‌తో పాటు పలువురు హాజరై, అనంతరం వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఎంత గానో పోరాటం చేసిన మహనీయుడన్నారు. తెలుగు వారి గొప్పతనాన్ని చాటిచెప్పిన వారిగా నిలిచి రాష్ట్రంలో అంటరానితనం నిర్మూలన గావించేందుకు ఆయన కాళ్ళకు చెప్పులు, తలకు గొడుగు లేకుండా మండుటెండలో తిరుగుతూ ప్రచారం చేసే వారన్నారు. ఆయన ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు 1952 అక్టోబర్ 10 నుండి 56 రోజుల పాటు చెన్నైలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి డిసెంబర్ 15న అశువులు బాసి అమరులయ్యారన్నారు. తెలుగు వారందరినీ ఒక తాటిపైకి తెచ్చిన ఆయన తెలు వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. అటువంటి మహనీయుడి జయంతి వేడుకలను జరుపుకోవడం మనం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. అటువంటి మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనిస్తూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో అమ్మవారిశాల కమిటీ ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, మునగా చలమయ్య, జాయింట్ సెక్రటరి వైభవ్ ప్రసాద్, కమిటీ సభ్యులు మదళ్ళపల్లె సత్యనారాయణ, బెస్తవేముల శ్రీనివాసులు, మడియాల వెంకట సుబ్బయ్య, జూటూరు రవికుమార్,రవి శంకర్,ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరజీవిని స్ఫూర్తిగా తీసుకోవాలి

పులివెందుల, మార్చి 16, ప్రభాతవార్త :

అమరజీవి పొట్టి శ్రీరాములును ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా ఈసుకుని పట్టుదలతో ముందుకు సాగాలని పులివెందుల ఆహారవిజ్ఞాన, శాస్త్ర సాంకేతిక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ అన్నారు. గురువారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు జీవిత చరిత్ర గురించి విద్యార్థిని, విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు. 56రోజులు అమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో ఆఫీసర్ ఇన్‌ఛార్జి జయమ్మ, అధ్యాపకులు ఏడుకొండలు, ఆర్.అరుణ, నివేదిత, రాజేష్, డాక్టర్ కె.రాజశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతికతతో నైపుణ్యం పెంపొందించుకోవాలి

పులివెందుల రూరల్, మార్చి 16, ప్రభాతవార్త :

విద్యార్థులు సాంకేతికతతో నైపుణ్యం పెంపొందించుకోవాలని ప్రిన్సిపల్ వసుంధర అన్నారు. పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్‌ఫెస్ట్ 2కే23 రెండోరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎథికల్ హ్యాకింగ్, డేటాసైన్స్, తదితర వాటికి సంబంధించి వర్క్‌షాపు నిర్వహించారు. వీటిని ప్రిన్సి పల్ వసుంధర, సీఎస్ఈ హెచ్‌వోడీ సరిత, డాక్టర్ మురళి, తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధానం చేయాలి

రామాపురం, మార్చి 16ప్రభాతవార్త:

ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం చేయాలని తహశీల్దార్ వైఎస్. సత్యానందంఅన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం సాయంత్రం వి ఆర్వోలతో బిఎల్‌వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని బిఎల్వోలు ఓటర్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఇప్పటి వరకు మొత్తం ఓట్లు 25,636 ఉండగా 21790 వరకు ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం చేయాలని ఆయన వారికి సూచించారు. పైఅధికారుల నుంచి ఒత్తిడి ఎక్కువగా బి ఎల్వోలు, వివార్వోలు త్వరగా చేయాలని ఆయన అన్నారు.

## రాజంపేటలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

రాజంపేట అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు రాజంపేటలో ఘనంగా జరిగాయి. గురువారం పొట్టి శ్రీరాములు విగ్రహానికి జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసురెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు యేల్చూరి అశోక్‌కుమార్, సనిశెట్టి నవీన్‌కుమార్, అన్నపూర్ణ మురళి, ఇంద్ర, బొగ్గరపు రాజేష్, పేరకం శంకర్, పద్మశ్రీ మురళి, ఎజిపి వి.గురుప్రతాప్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు సూరి పాల్గొన్నారు.ఆర్యవైశ్య సంఘం నాయకులు, వైకాపా నేతలు పొట్టిశ్రీరాములు విగ్రహానికి భారీ పూలమాల వేసి నివాళులర్పించారు.

## వైభవంగా ముగిసిన శ్రీ గోవిందమాంబ ఆరాధన ఉత్సవాలు

బ్రహ్మంగారి మఠం, మార్చి 16 ప్రభాతవార్త :

త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ధర్మపత్ని శ్రీ గోవిందమాంబ ఆరాధన ఉత్సవాలు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో వైభవంగా ముగిసినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. పూర్వపు మఠాధిపతి పెద్ద కుమారుడు నొస్సం వెంకటాద్రి స్వామి గురువారం ఉదయం నుండి ప్రత్యేక పూజలతో పాటు ద్వార పూజ నిర్వహించారు. మధ్యాహ్నం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. అనంతరం రాత్రికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత గోవిందమాంబ అమ్మవారి ఉత్సవం మఠం మాడవీధుల గుండా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మఠం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పంటల పరిస్థితులపై వ్యవసాయ అధికారుల సమావేశం

- ఏడిఏ నాగరాజ

బద్వేలు రూరల్, మార్చి 16 ప్రభాతవార్త :



బద్వేలు డివిజన్‌లోని వ్యవసాయ అధికారులకు, సహాయ వ్యవసాయ సంచాలకులకు ఏడిఏ నాగరాజ సమావేశం నిర్వహించి మండలాలలో పంట పరిస్థితులు, ఎరువుల లావాదేవీలు, పంట నమోదు సామాజిక తనిఖీల గుర్తించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం పొలంబడి మీద దృష్టి కేంద్రీకరించాలని ఆయా శాఖల అధికారులకు తెలియజేశారు. అలాగే మనమందరం కలిసి రైతులను ప్రగతిపథంలో నడిపించాలని సూచించారు. ల్యాబ్‌లో విత్తన మరియు ఎరువుల పరీక్షలు చేయించుకొని నాణ్యమైన ఎరువులను, నాణ్యమైన విత్తనాలను, నాణ్యమైన పంటలు పండించే ఆస్కారం ఉందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు మరియు హబ్ వ్యవసాయ అధికారి మాధురితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆత్మబలిదానం చేసిన అమరజీవి

వేంపల్లె, మార్చి 16, ప్రభాతవార్త :

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆత్మబలిదానం చేసిన మహనీయుడు అమర జీవి పొట్టిశ్రీరాములు అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. గురువారం వేంపల్లెలో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మద్యపాన నిషేధం, హరిజనులకు ఆలయ ప్రవేశం కోసం, జైళ్ల సంస్కరణ కోసం జీవితాంతం పోరాడిన పోరాటయోధుడు పొట్టిశ్రీరాములు అన్నారు. తొలి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యలో వైకాపా ప్రభుత్వం తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం ఒక చారిత్రాత్మక తప్పిదం అన్నారు. తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, ప్రోత్సహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్కౌట్స్ శిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుంది

కడప ఎడ్యుకేషన్, మార్చి 16, ప్రభాతవార్త:



స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక సేవ, దేశభక్తి పెంపొదుతాయని కడప నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. గురువారం సాయంత్రం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయనను జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, డీఈవో దేవరాజ్, పీవో ప్రభాకర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని తెలిపారు. స్కౌట్ సర్టిఫికెట్ ఉన్న వారికి విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని స్కౌట్స్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప నగరం శంకరాపురంలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం అభివృద్ధి జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ నరసింహారెడ్డి, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీకర్‌లు స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణయ్య, ఎంఈవో పాలెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పశుదానాను సద్వినియోగం చేసుకోండి

పంజం సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, మార్చి 16 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని పశువుల యజమానులకు భారీఎత్తున పశుదానాను అందజేస్తున్నారని ఆ దానాతో రైతులు ఎంతో సంతృప్తితో ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసమే ఈ దానాను ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. గురువారం అనంతరాజుపేట పంచాయతిలో పశుదానాను పశువులకు ఉన్న యజమానులకు పేరు పేరునా అందజేశారు. రైతులకు పశుదానాను ముఖ్యమంత్రి అందజేస్తున్నదని, పాడి పశువులకు మొబైల్ వాహనం ద్వారా ప్రతిఒక్క పశువులకు చక్కటి వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ పశువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కటి వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పశువ్యై నిపుణులతో పాటు జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, నీటిసంఘం అధ్యక్షులు పంజం వేణుగోపాల్‌రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

రామాపురం, మార్చి 16ప్రభాతవార్త:

మండల కేంద్ర పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ద్వితీయ శ్రేణి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగింది. జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలో 240 మంది గాను 223 మంది పరీక్షలు హాజరు కాగా 17 మంది పరీక్ష గైర్హాజైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చీఫ్ శ్యామలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్ ్నం 12 గంటల వరకు 3 గంటల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## కుక్కలు పట్టేందుకు ప్రత్యేక కార్మికుల రాక

రాజంపేట అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో వరుస కుక్కలదాడులతో మున్సిపల్ పాలకవర్గం తీవ్రంగా స్పందించింది. కుక్కలను పట్టుకొనేందుకు తిరుపతి నుంచి అనిమల్ కేర్ ల్యాండ్ వారితో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి, కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డిలు చర్చించారు. వెంటనేవారు గురువారం రంగంలోకి దిగి కుక్కల వేట సాగించారు. ప్రత్యేక వాహనాన్ని కూడా కుక్కలను తరలించేందుకు తీసుకువచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు సూరి, నవీన్‌కుమార్, న్యామతుల్లా, కాంట్రాక్టర్ బాలకృష్ణ, శానిటరి ఇన్‌స్పెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ దోహదపడుతుంది

రాయచోటి, మార్చి 16ప్రభాతవార్త:

పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఎంతో దోహదపడుతుందని రిసోర్స్ పర్సన్ సన్ గ్లేర్ టెక్నాలజీస్ హైదరాబాద్ ప్రాజెక్టు మేనేజర్ ఆదిత్యనాథ్ అన్నారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రైనిం గ్ ప్రాముఖ్యత ఆవశ్యకత ఉద్యోగ సంబంధిత నైపుణ్యాలు ప్రాక్టీకల్ ఉద్యోగ సంబంధిత నైపుణ్యాలు ప్రాక్టీకల్ నాలెడ్జిని పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సమయంలో ప్రతి విభాగపు విద్యార్థిని విద్యార్థులకు స్టైఫండ్‌తో పాటు ఉచిత బోజన వసతి సౌకర్యాలను కల్పిస్తారని, ఈ సమయంలో వృత్తి శిక్షణ నైపుణ్యత పత్రాన్ని అందిస్తారని తద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకో వచ్చని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధ్యాపకులు

## ప్రతి ఒక్కరు ఇష్టపడి చదవాలి

- ఎస్‌డబ్ల్యూవో జాకీర్ హుస్సేన్

రామాపురం, మార్చి 16ప్రభాతవార్త:

ఏప్రిల్‌లో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో బాలికలు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఎస్‌డబ్ల్యూవో జాకీర్ హుస్సేన్ అన్నారు. మండలంలోని నీలకంఠారావుపేట ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను వసతి గృహాలను మరుగుదొడ్లను పరిశీలించారు. మెనుప్రకారంగా భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులు బాగా కడిగి శు భ్రంగా ఉ ంచుకోవాలన్నారు. పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని బాలికలకు సూచించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని ఆయన అన్నారు. విద్యార్థులకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అనుపమ, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విలాంగుల ఓట్లు అడిగే అర్హత వైసిపి ప్రభుత్వానికి లేదు

రాయచోటి, మార్చి 16ప్రభాతవార్త:

రా ష్ట్రంలోని వికలాంగుల ఓట్లు అడిగే అర్హత వైసిపి ప్రభుత్వానికి లేదని రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటి పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో వికలాంగులై పుట్టడం ఒక నేరమా అనే విధంగా ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో సంక్షేమ పథకాలన్ని ఎన్నో రకాల తెలియజేస్తూ అవ్వతాతలకు 3000 పెన్షన్ పెంచి ఎలక్షన్‌కు పోతానని జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న వికలాంగుల అందరం కూడా ఏకమై ఓట్లను కూడా బహిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కమిషన్ ఛైర్మన్‌గా రెండోసారి విక్టరిప్రసాద్ ఎంపిక హర్షణీయం

ఉమ్మడి కడపజిల్లా సమత సైనికదళ్ అధ్యక్షులు సుబ్బనరసయ్య

నందలూరు, మార్చి 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎస్సి కమిషన్ ఛైర్మన్‌గా మారుమూడి విక్టరిప్రసాద్‌ను రెండోసారి నియమించడం హర్షణీయం అని ఉమ్మడి కడప జిల్లా సమతా సైనికదళ్ అధ్యక్షులు బొమ్మవరం సుబ్బనరసయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలు విక్టరిప్రసాద్ పదవి పొడిగించి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన పనిచేస్తూ దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా అందరి మన్ననలు పొందారన్నారు. సమస్యలు తలెత్తిన ప్రతిచోట తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి అండగా నిలిచే వ్యక్తి విక్టరిప్రసాద్ అని అన్నారు. ఈ సందర్భంగా విక్టరిప్రసాద్‌ను రెండోసారి ఎస్సి కమిషన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సమతాసైనికదళ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో నందలూరు మండలం సమతా సైనికదళ్ అధ్యక్షుడు చల్లా సురేంద్ర, ఉపాధ్యక్షుడు జంపయ్య, ప్రధాన కార్యదర్శి గుండు ప్రవీన్‌కుమార్, సహాయ కార్యదర్శి ఇరువురి శివయ్య, కోశాధికారి కిరణ్‌కుమార్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## తోట చంద్రశేఖర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

పోరుమామిళ్ల రూరల్, మార్చి 16ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ హైదరాబాద్‌లో నిన్న జరిగిన వారి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ విభజనకు కారణం కేసీఆర్ కాదని, బిజెపి సహకరిస్తేనే కాంగ్రెస్ విడగొట్టిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కుయోక్తులు పన్ని ఆంధ్రప్రదేశ్ విభజనకు బీజం వేశారని అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించి వారి అభిప్రాయాలను తీసుకొని, 2014 సంవత్సరంలో పెద్దన్న పాత్ర పోషించి విబజన చేసిందన్నారు. ఈ విబజనకు అన్ని రాజకీయ పార్టీఉలు ఒప్పుకున్నాయని ఆయన గుర్తు చేశారు. కులమతాలు కాకుండా మానవతా విలువులు, రాజ్యాంగ విలువలను అనుసరిస్తూ వాటిని కాపాడుతూ పరిపాలన చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్‌అన్నారు.

## తప్పుడు నివేదిక ఇచ్చిన తహసీల్దారును సస్పెండ్ చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు డిమాండ్

ప్రొద్దుటూరు, మార్చి 16 ప్రభాతవార్త :

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కోరిన వివరణ మేరకు ప్రొద్దుటూరులో ఎలాంటి డబ్బులు పంపిణీ జరగలేదన్న నివేదికను ఇచ్చిన తహసీల్దారును వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం నకు ఫిర్యాదు చేస్తూ లేఖను పంపుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి నాయకులు పోలింగ్ కేంద్రాలకు కొద్ది దూరంలోనే రోడ్డుపై బహిరంగంగా డబ్బుల పంపిణీ చేశారని విమర్శించారు. దీనికి సంబంధించి సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరగగా మీడియా ఇక్కడ నోటు అక్కడ ఓటు అన్న హెడ్డిం గులతో ప్రచురించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వివరణ కోరుతూ ప్రొద్దుటూరు ఎమ్మార్వోకు నివేదిక పంపాలని నోటీసులు జారీ చేశారన్నారు. దీనికి స్పందిం చిన ఎమ్మార్వో ప్రొద్దుటూరులో ఎలాంటి డబ్బులు పంపిణీ జరిగినట్లు తన దృష్టికి రాలేదని పోలీసు అధికారులను కూడా విచారించారని తెలుపుతూ జిల్లా కలెక్టర్‌కు తప్పుడు నివేదికలు ఇవ్వడం దారుణం అన్నారు. ఇలాంటి తప్పుడు నివేదిక నిచ్చిన ఎమ్మార్వోను తక్షణమే సస్పెండ్ చేయాలని, ఏ అధికారులను విచారించారో ఆ అధికారుల పై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాం డ్ చేశారు 13 జరిగిన ఎన్నికలు జరిగిన విధానం ప్రజలు గుర్తుంచుకోవాలని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి నాయకులు ఇచ్చే ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా జాగ్రత్త వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావే శంలో జిల్లా బిజెపి అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి ప్రొద్దుటూరు పట్టణ బిజెపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజుపాలెం మండల బిజెపి అధ్యక్షులు రామ సుబ్బయ్య ప్రొద్దుటూరు మండల ఉపాధ్యక్షులు ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## అధికార పార్టీ చట్టాలకు అతీతమా?

- ఎన్నికల నియమావళి వైసీపీ నాయకులకు వర్తించదా?

కడప లీగల్, మార్చి 16, ప్రభాతవార్త:

ఈనెల 11వ తేదీన చిత్తూరు జిల్లా కురబలకోటలో యువగళం పేరుతో పాదయాత్ర జరుగుతుండగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఈ ప్రాంతంలో ఉండకూడదని వెంటనే ఖాళీ చేసి వెళ్లాలని ఎన్నికల అధికారులు నోటీసులు జారీ చేసి ఖాళీ చేయించారు. కానీ 12వ తేదీ రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గంలో పెద్దఎత్తున తూర్పు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు తెదేపా న్యాయవిభాగం రాష్ట్ర మరియు పార్లమెంటు కమిటీల సభ్యులు అన్నమయ్య జిల్లా కలెక్టర్, ఎస్పీలకు కలిసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన ఎంపీ మిథున్‌రెడ్డిపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చే